
# మచ్చలేని సంఘమునకు ఇది సమయం

దేవుడు నన్ను సంఘం లోనికి పిలిచినపుడు, ఆయన జరుగనున్న కొన్ని విషయములను నాకు ఒక దర్శనంలో చూపాడు. నేను యేసుక్రీస్తు శరీరంపై చూచిన మూడు పెద్ద మచ్చలను గురించి తెలియపరుస్తున్నాను.


ఆ సమయంలో ఆయన అన్నాడు.
**"అవి మాదిరిలు అయియున్నవి"**



---

ఈ పుస్తకము సంఘములోని మచ్చలకు గల మూలములను తెలియజేస్తూ ఈ పాటికేగల ముడతలను వివరిస్తుంది

**పరిశుద్ధాత్మ భోద పనివారలను ఏ విధంగా నడిపిస్తుంది**



**ఆత్మీయ సంగతులతో ఆత్మీయతను సరిపోల్చుట**

మరియు

**వివిధ దశలలో పనివారి దిశను తెలుపు పట్టిక**
సామాజిక సేవా సంస్థల నాయకులు తప్పనిసరిగా తెలుసుకోవలసినవి

## ఈ పుస్తకము యొక్క ప్రాముఖ్యత

**ఎన్నో విషయాలకు సంబంధించి ప్రభువు మనకు "ఆయన హృదయాన్ని తీసుకోండి" అనే చోట మనకు బోధించాడు. మేము నేర్చుకొనిన వాటిని గురించి తెలియచేయుటకు అక్కడ నుండి ప్రారంభించవలెను. వీధిలోనున్న చర్చికి వెళ్ళవలెనా అని నేను ప్రభువును అడిగాను. ఆయన నన్ను ఇక్కడకు తీసుకువెళ్ళాడు.**

---

*రోమీయులకు వ్రాసిన పత్రిక 8 : 1*

"కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు". పరిశుద్ధాత్మ ఏ విధముగా బోధించుచూ నడిపించున్నది అను విషయము అర్ధము చేసుకొనలేకపోవుట వలన, క్రైస్తవులమైన మనము సవరణలు, బోధనలు మరియు పరిశుద్ధాత్మ నడిపించిన విధముల గురించి తెలుసుకొనలేకపోవుచున్నాము. చక్కగా సుందరముగా చెప్పునదేమంటే, ఈ మచ్చ వలన ఇతర మచ్చలు ఏర్పడినవి. ఈ అంత్య దినాలలో చర్చి ప్రభువును ఏ విధముగా అనుసరించుచున్నది. ఆయన ఏ విధముగా బోధించుచున్నాడు, నడిపించుచున్నాడు అను విషయము తెలియకపోయినట్లయితే ఆశ్చర్యము లేదు, ప్రభువు ఈ విషయము నుండి ప్రారంభించమని కోరుచున్నాడు.

**రాయ్ సాజేక్**



# విషయ సూచిక


1. పరిశుద్ధాత్మ వలన పనివారలు ఏ విధంగా బోధిస్తున్నారు ... పేజీ -4
2. పరిశుద్ధాత్మ ప్రవాహం ఇక్కడ కొంచెం, అక్కడ కొంచెం ... పేజీ -17
3. జీవితం అనే నది ... పేజీ -24

## పరిశుద్ధాత్మ వలన పనివారలు ఏ విధంగా బోధిస్తున్నారు

*1 కొరింథీ 2:12,13*

"దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలుసుకొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము. ఆత్మ సంబంధమైన విషయాలను గుర్తిస్తుంది.

**దేవుడు ఆయన వాక్యాన్ని పంపాడు**

*1 యోహాను 15:20*

"దాసుడు తన యజమానుని కంటే గొప్పవాడు కాదని నేను మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడి. లోకులు నన్ను హింసించిన యెడల మిమ్మును కూడా హింసింతురు, నా మాట గైకొనిన యెడల, మీ మాట కూడా గైకొందురు"

యోహాను 1:1,2

"ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను".

*యోహాను 1:14*

"ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపుర్ణుడుగా మన మధ్య నివసించెను, తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి". "వాక్యము" దేవునికి, ఆయన కుమారునికి సంబంధించిందని తెలుసుకుంటే "మాట' అనే మాట పై లేఖనములలోను, మరియు ఇతర లేఖనములలోను, యోహాను సువార్త 15:20 అర్థం కొంత చెప్పబడినది. ఆలోచన కలుపుకొని స్ట్రాంగ్స్ ఎగ్జాస్టివ్ కంకార్డెన్స్ ఆఫ్ ది బైబిల్.

**అక్కడ ఒకే ఒక నీతి ఉన్నది.**

నన్ను పరలోక రాజ్యమునకు తీసుకొని పోయినపుడు అపోస్తలుడైన పౌలువలె దేవునికి తెలిసిన దానిని, ఆయన లేఖనములలో చెప్పిన దానిని తెలుసుకున్నాను. నా ఆలోచనలు, నేను అర్థము చేసుకొనిన విషయాలు వానిని నీవు పరలోక రాజ్యమునకు పోయినపుడు ఎదుర్కొనవలసినవి. దేవుని వాక్యమునకు వెనుక మరుగైయున్న దేవుని యొక్క ఆలోచనలు మరియు "ఆయన" పూర్తిగా వాస్తవమైనవి. మార్పులకు వీలుపడనివి, ఆయనకు తెలిసిన విషయములకు భిన్నమైనవి కావు. ఏ విషయంలోను, ఎందుకంటే నీవు వానిని సరిగా అర్థం చేసికొనలేకపోవుట, లేక దేవుని ప్రేమించినవారు, దేవుని గురించి బాగా తెలిసినవారు నీకు తప్పుగా బోధించుట వల్ల, పరిశుద్ధాత్మ అనేది ఒక ఉపాధ్యాయుడు, ఆయనకు దేవుని యొక్క ఆలోచనలు, ఆయన వాక్యమునందలి మర్మము తెలిసినవాడు. కాబట్టి మనము ప్రతి విషయము అర్థం చేసుకోవాలి, పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుందో మరియు ఆయన బోధనలకు ద్వారాలు




తెరవాలి.

అమెరికా దేశంలో దాదాపు 600 వేర్వేరు క్రైస్తవ మత శాఖలకు సంబందించిన వారున్నారు. వారు బైబిలు చెప్పి విషయాలను 600 వేర్వేరు ఆలోచనలతో వేరు వేరు విధాలుగా బోధిస్తున్నారు. బైబిల్ ఎన్నోమార్లు అట్టి మానవుల యొక్క విజ్ఞానానికి సంబంధించి హెచ్చరించింది. వాస్తవమేమంటే దేవుడు నిర్దేశించిన విధి విధానములు గురించి మనము ఆలోచించము.

*సామెతల గ్రంధం 3:5*

"నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మకముంచుము".

నేను పరలోక రాజ్యములో ఉన్నప్పుడు నరకం వైపు చూస్తున్నాను. నరకంలో ఒక నమ్మికగొనినవాడు, మనుష్యుడు తన విజ్ఞానము వలన బోధించుట వలనను, సంప్రదాయములు పాటించుట వలనను, బైబిల్ నందు చెప్పిన విధముగా ఐక్కచిక్కియున్నాడు. ఆ బోధనలు, సంప్రదాయములు, ఈ వ్యక్తిని శూన్యములోనికి తీసుకుపోయినవి. ఫలితములలో మార్పు లేదు. ఈ వ్యక్తి విషయంలో ఆ విషయాలు బాగా ఆలస్యమైనవి. ఈ పరిస్థితి మిక్కిలి విచారించదగినది, నరకంలో ఉండుట ఆమె తప్పు కాదు, అది చర్చిలోని కొందరు నాయకులు వారి స్వబుద్ధితో పరలోక రాజ్యము కొరకు రక్షణ విషయంలో బైబిల్ విషయాలు వక్రీకరిస్తున్నారు. అందుకని నేను, ఇదివరలో ఎన్నడూ వ్రాయని ఈ రెండు విషయాలను గురించి వ్రాస్తున్నాను. నేను నిర్మొహమాటంగా నుండి రంధ్రములు వెదుకుట లేదు. నేను ఎన్నో ఉదాహరణలు ఇస్తాను, అప్పుడప్పుడు ఒకటికంటే ఎక్కువ సార్లు, మీరు అర్థము చేసుకొనుటకు పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తున్నది చేసి చూపుతున్నది. నేను ఈ విషయము గురించి తరువాత వివరిస్తాను. లేఖనములలో దాగుకొనియున్న దేవుని యొక్క ఆలోచనలు తెలుసుకోవలెనంటే, లేక ఆయన ఉద్దేశ్యము తెలుసుకొనవలెనంటే పరిశుద్ధాత్మ ప్రకటించవలసియున్నది. వేరే మార్గము లేదు. మనిషి తన బుద్ధి ద్వారా గాని లేక అంతర్ముఖముగా గాని దానిని పొందుటకు వీలు లేదు. అందుకు కారణం ఇక్కడ తెలుసుకుందాము. ప్రపంచములోని చర్చిల యందలి నాయకులందరికీ ఒకే ఉపాధ్యాయుడు బోధించినట్లయితే, అప్పుడు వారు అందరూ, ఆయన ఏ విధంగా బోధిస్తాడు అనే విషయం తెలుస్తుంది. అప్పుడు అందరూ ఒకే ఆలోచన, ఒకే జ్ఞానము కలిగియుంటారు. బైబిల్ చెప్పినట్లుగా కాక రెండు లేక అంతకంటే ఎక్కువగా 600 అభిప్రాయాలు కలిగియుండరు. నీటియందు బాప్తీస్మమునకు సంబంధించి ఒకే ఒక్క మతము నందు చేరుటకు ఒకే ఒక్క నిజమున్నది. అట్టి విషయములు దేవునికి తెలుసు అంటే అది ఆ విధంగా స్థిరపరబడింది. ఈ విధంగా వ్రాయుటకు 'ఆత్మ సంబంధమైన ఒక విషయం' దేవుడు ఆయన వాక్యముతో ఒక బొమ్మను గీశాడు. ఆ బొమ్మ ఒక ఆయిల్ పెయింటింగ్ వలే ఉంది. అది ఎంతో గూడార్థము కలిగి ఉండి అందులో భావార్థమున్నది. ఒకసారి ఒక పత్రికకు ఈ విషయానికి సంబంధించి ఒక వ్యాసం వ్రాశాను. ప్రభువు ఈ దర్శనమిచ్చాడు. వాక్యానికి చెందిన నిజమైన నీటిని చిత్రించి చూపాడు. అది దేవుని ఆలోచనయై యున్నది. ఆయను ఉద్దేశించినది, ఆయన ఎప్పుడో చెప్పినది. ఈ దర్శనం "ఆత్మ సంబంధమైన విషయం" లేఖనము ఏమి చెప్పుచున్నదంటే, క్రైస్తవులమైన మనము శ్రద్ధ కలిగి అనుసరించాలి, రోమీయులకు వ్రాసిన పత్రిక 8:5 (ఈ




విషయము గురించి తరువాత చర్చించుకుందాము) ఈ దృశ్యము "ఆత్మ సంబంధమైన విషయము" నాకు పరిశుద్ధాత్మచే ఇవ్వబడినది, పరిశుద్ధాత్మచే ప్రవేశపెట్టబడినది, మీరు అర్థము చేసుకొనుటకు గాను నేను 1-4 దర్శనమునకు కలిపియున్నాను. కానీ నేను వాటిని అర్థము చేసుకొని "ఆత్మ సంబంధ విషయములు"తో పోల్చి తెలుసుకొన్నాను. ఆత్మ సంబంధ విషమయుం లేకుండా నేను 1-4 గురించి తెలుసుకొనలేకపోతిని. నేను అర్థం చేసుకొనిన దర్శనమును చెప్పవలసియున్నది. నేను దేవుని యొక్క స్వచ్ఛమైన ఆలోచనలు, దేవుని వాక్యము చదువుట ద్వారా పొందుచున్నాను. దర్శనం వంక చూస్తూ, అందు ధ్యానించుచూ, నేను కలిపిన దానిని లేకనే "మాట" అనే పదానికి అర్థం తెలుసుకొనుచూ, ఆలోచనను కలుపుకొని ఒక విషయం చెప్పబడింది. దేవుడు నికరమైన ఒక నిజాన్ని చూపుచున్నాడని తెలుసుకో, నీవు నీ బైబిల్ పుస్తకం తెరిచి చూచినపుడు, నీవు దేవుని వాక్యమును చూచున్నావని తెలుసుకో, కాపీ గుర్తుంచుకో దేవుని యొక్క ఆలోచన ఆ వాక్యములో ఉన్నదని, అట్టి దానిని మనమందరము తెలుసుకోవాలని, అర్థం చేసుకోవాలని, దేవుని వాక్యం ఏమి చెప్పుచున్నదంటే, పరిశుద్ధాత్మ దేవునికి సంబంధించిన లోతైన విషయాలను చూపుతుంది.

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:10

"మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలు పరచియున్నాడు, ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు". కానీ దేవుడు వానిని మనకు చూపాడు



ఆత్మ ద్వారా ఎందుకంటే ఆత్మ అన్ని విషయాలను శోధిస్తుంది. కనుక, అవే దేవుని యొక్క లోతైన విషయాలు, దేవుడు ఆయన వాక్యాన్ని మనకిచ్చినపుడు, ఆ వాక్యము ఆయన ఆలోచనలను కలిగియున్నది. మనము దేవుని స్వరము వినగలము, దేవుని వాక్యము చదువుచున్నాము. ఎందుకంటే అవి మన మనస్సులో ఆ ఆలోచనల మాదిరిలు కలిగియుండుట వలన, దేవుడు వాస్తవంగా ఏమి చెప్పదలచుకున్నాడో దాని అర్థము మనము తెలుసుకొనకపోతున్నాము. మనము "ఆత్మ సంబంధ విషయాలు"కు సంబంధించిన లేక పరిశుద్ధాత్మ ఏమి చెప్పుచున్నదో అర్థము చేసుకొనినట్లయితే ఆత్మ సంబంధమైనవి ఆత్మ సంబంధమైన వాటితో మనకు జ్ఞానము కలిగిన వేరొకరు చెప్పవలసిన పని లేదు. అవును, బైబిల్ ఏమి చెప్పుచున్నదంటే మనము చదివి దేవుని వాక్యాన్ని సరిగా విభజించుకోవాలని!

## దేవుని వాక్యం, దేవుని ఆలోచన

1. మనము దీనిని చదవగలం, 2. మనము దీనిని తప్పనిసరిగా తెలుసుకోవలసి ఉంది, 3. పరిశుద్ధాత్మ మనకు బోధిస్తుంది, 4. అప్పుడు మనము స్వచ్ఛమైన వాక్యము ఆయన దీనిని ఏ విధముగా చేయగలుగుచున్నాడు. కానీ పరిశుద్ధాత్మ దేనినైతే బోధిస్తుందో దానిని ఆత్మ సంబంధ విషయాలు ఆత్మ సంబంధ విషయాలతో పోల్చుకోవాలి. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:13 (కె.జె.వి)

2 తిమోతి 2:15 :

"దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కర లేని పనివానిగాను, సత్యవ్యాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము". ఈ వాక్యం ఇంకా ఏమి చెప్పుచున్నదంటే మనము విషయములను సరిగా కలిపి జతచేయవలెనని, కాని మనిషి యొక్క జ్ఞానము విషయములో ఇది అసాధ్యము. ఉపాధ్యాయుడు లేకుండా, మార్గదర్శకత్వం లేకుండా బైబిలునందలి విషయములు మనము సరిగా విభజించలేము. తప్పులు లేకుండా జతచేయలేము, మనము దానిని ఎక్కడ చేజార్చుకుంటున్నామో మనకు తెలియదు, మనము తెలుసుకొనవలసిన ముఖ్య విషయము ఏమనగా, మనము సరియైన అవగాహన, ఆలోచన, వాక్యాంతర్గమైన భావమును తెలుసుకొనలేము, పరిశుద్ధాత్మ ఏవిధంగా అంటే ఉపాధ్యాయుడు లేనివాని వలె, నీవు తెలియకనే ఒక ఉపాధ్యాయుడు బోధించే విధానాన్ని తిరస్కరించినట్లయితే నీవు ఉపాధ్యాయుడు లేనివాడు అవుదువు. మనము మన పిల్లలకు పుస్తకములు ఇచ్చి, వారంతట వారే ఉపాధ్యాయుడు లేకనే నేర్చుకొనగలరు నీవు ఊహించినట్లయితే ఏమి జరుగునో నీకు తెలుసు కదా? నేను నీకు అన్ని విషయములు కలిగియున్న ఒక పుస్తకము ఇచ్చి అవకాశము లోనిక ఒక సహాయకుడి సహాయముతో తెలుసుకొనినదే నీవు విజయవంతముగా ఎగరలేవు. బైబిల్ విషయంలో కూడా అదే మార్గము. బైబిల్ పుస్తకాన్ని ఎవరైతే వ్రాశారో వారు మనకు దాని అర్థాన్ని, ఏ విదంగా విభజించాలో మార్గదర్శకత్వమును, పంక్తిపై వేరొక పంక్తిని జతచేయుట తెలియగలదు. బైబిల్ పుస్తకము నందు దేవుని ఆలోచన ఏమయితే ఉన్నదో, పరిశుద్ధాత్మ ఏవి బోధించుచున్నదో మనము తప్పనిసరిగా తెలుకోవాలి, ఆత్మ సంబంధమైన విషయములు ఆత్మ సంబంధమైన వానితో పోల్చుకొని, లేనిచో మనము ఉపాధ్యాయుడు లేనివాని వలె ఉందుము. పరిశుద్ధాత్మ ఏ విధంగా

బోధించుచున్నదో అర్ధము చేసికొనలేక పోవటము, ఏసుక్రీస్తు శరీరమును వదిలినవాని వలె, ధర్మశాస్త్రమునకు సంబంధించిన అన్ని విషయాలు లేక మనిషి యొక్క బోధనలు, బైబిల్ పుస్తకము ఈ అంత్య దినాలలో తెలియజేస్తుంది. అందుకే మనము 600కు పైగా క్రైస్తవ శాఖలను కలిగియున్నాము. అందుకే బైబిల్ దురద కలిగిన చెవులు గల ఉపాధ్యాయులతో కూర్చొనవలసియున్నది. ఎందుకంటే వారు పరిశుద్ధాత్మచే బోధించబడతారు కనుక, ఒక మనిషికి ఆత్మ సంబంధమైన విషయములు ఆత్మ సంబంధమైన విషయములతో పోలికను గూర్చి బోధించినట్లయితే, ఆత్మ సంబంధ విషయాలిను గూర్చి సాక్ష్యము ఇవ్వకపోయినట్లయితే, అతడు పరిశుద్ధాత్మ వలన బోధించబడిన వ్యక్తి, సమూహామును వదిలి మనిషి విజ్ఞానాన్ని పూర్తిగా చదవగలడు. నాకు కొన్ని బైబిల్ పఠనములతో సంబంధమున్నది. నేను వారి నుండి ఎంతో నేర్చుకొనియున్నాను. అందుకొన్ని నిజము మరికొన్ని అబద్దము. నేను ఎన్నో సమావేశాలలో పాల్గొన్నాను. అక్కడ కొందరు నన్ను లేఖనములు చెప్పు విషయములపై మీ ఆలోచన ఏమి అని అడిగినారు. నా అభిప్రాయము పరలోక రాజ్యములో మనలను పైకి ఎత్తవు. దేవుని ఉ ద్దేశ్యము మాత్రమే మనలను పైకెత్తును. ఒకసారి దేవుడు నాకు చూపాడు, ప్రజలు వారి యొక్క నమ్మికలను ఒక పునాదిపై నిర్మించుచున్నారని, పరిశుద్ధాత్మ శక్తి సామర్ధములపై మరికొందరు, నేను కొంచెము భిన్నముగా తెలుసుకొన్నానని బావించారు. దేవుని వాక్యమును వెనుక దాగియున్న ఆయన ఆలోచనను గురించి తెలుసుకొనుట మనుష్యుల మనస్సులకు ఒక సమస్య. మనము ప్రజలుగా మనకు ఏమి చెప్పబడియున్నదో దానిని చెప్పటం, మన అనుభవాలను, మనము గతంలో వీనిని నిజమని నమ్మియున్నామో దానిని ఇతరులకు బోధించటం. ప్రపంచంలో ఎందరో మనుష్యులు పరిశుద్ధాత్మ వలన వినబడినారు, కాపీ వారిలో కొద్దిమంది మాత్రమే ఆయన బోధనలను మరియు ఆత్మ సంబంధ విషయములు ఆత్మ సంబంధమైన వాటితో అనే విషయములు తెలుసుకొనియున్నారు. మనము ఎల్లప్పుడూ దేవుడు నిజాన్ని బయలుపరుస్తాడని తెలుసుకోవాలి. ఆ నిజాన్ని తెలుసుకొనుటకు ముందుగా "ఆత్మ సంబంధ విషయాల"ను గూర్చి తెలుసుకోవాలి. అందుకని లేఖనము రెండు విషయాలు చెబుతుంది. "ఆత్మ సంబంధమైన విషయాలు ఆత్మ సంబందమైన వాటితో పోల్చి పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుంది" ఆత్మ సంబంధమైన విషయాలు రెంటిని పోల్చుకొనమని ఒక వ్యక్తి యొక్క మనస్సుకు తెలుసు. "పోలిక" అనే పదం రెండు వేరు వేరు విషయాలను సూచిస్తుంది. లేఖనములను మనము చదువున్నట్లయితే ఈ విషయాలు స్పష్టంగా పరిశుద్ధాత్మ ఏవిధంగా బోధిస్తుందో తెలుసుకోవచ్చు. వాస్తవమైన, స్వచ్ఛమైన ఒక చిన్న విషయమేమిటంటే దేవుడు మనకు వాక్యాన్ని ఇచ్చాడు, తెలుసుకొనే జ్ఞానాన్నిచ్చాడు, ఇవి రెండు వేర్వేరు విషయాలు. ఈ సాక్ష్యాన్ని నేను మీకు తెలియజేయనీయండి, దేవుడు నిజాన్ని ఇచ్చాడు తరువాత అర్ధం చేసుకొనే శక్తినిచ్చాడు. ఆయన వాక్యం ద్వారా అది ఒక మార్గం, అది నిజం ఎందుకంటే అర్ధం చేసుకొనే జ్ఞానాన్ని ఇచ్చింది ఆయనే. కాని మనుష్యుల యొక్క మనస్సులు కాదు. ఒకరోజు నేను దేవునితో వాదిస్తున్నాను. లేఖనాలను గురించి మాట్లాడుతున్నాను. అప్పుడు నాకు భిన్న వాదనలు కనిపించినవి. అప్పుడు దేవుడు మిక్కిలి మిక్కిలి పెద్ద స్వరంతో సమాధానమిచ్చాడు. "అవి యధాతథంగా" నేను వణికిపోయాను, ఏమి జరిగిందోనని భయపడిపోయాను. దేవుడు ఏమి



చెప్పాడో, జ్ఞానం లేకపోవుట వలన తెలుసుకొనలేకపోయాను. వాస్తవంగా నేను అది వివేకము లేని సమాధానమని ఆలోచించాను. సమస్య ఏమంటే ఆయన చెప్పిన దాని వెనుక గల ఆలోచనను నేను తెలుసుకొనలేకపోయాను. మూడు రోజుల తరువాత మరల దేవుడు నాకు తెలుసుకొనే జ్ఞానాన్నిచాడు. ప్రతి విషయము నేను చెప్పిన విధముగా మీరు నమ్మదగిన విషయాలను నమ్మండి, చూడండి నా వద్ద నిజం

ఉంది. దేవుని యొక్క స్పష్టమైన స్వరము, మొదటగా "ఆత్మ సంబంధ విషయాలు" కానీ అర్ధం చేసుకొనే జ్ఞానం కాదు లేక, ఆ మాటల వెనుక గల ఆయన ఆలోచన, అర్ధం చేసుకొనే జ్ఞానం రెండవ "ఆత్మ సంబంధ విషయాలు" ద్వారా ఏర్పడింది. అది భాగాలుగా వచ్చింది, ఎందుకంటే దేవుడు దానిని భాగాలుగా, ఇక్కడ ఒక భాగం అక్కడొక భాగంగా ఇచ్చాడు. ఈ విషయంలో దేవుడు మొట్టమొదటగా నిజాన్నిచ్చాడు. తరువాత తెలుసుకొనే జ్ఞానాన్నిచ్చాడు. నేను తరువాత వానిని అనుసరించాలి. శ్రద్ధ తీసుకోవాలి, అవి రెండు వేరు వేరు ఆత్మ సంబంధ విషయాలు" ఎందుకంటే అవి ఒకటి లేకుండా వేరొకటి నన్ను విడిచి వెళ్ళవు. కొంతమంది ప్రజలు చెబుతారు, "కాని బైబిలు ఏమి చెబుతుందంటే నేను పరిశుద్ధాత్మను కలిగియున్నాడని, నాకు వేరొకరు బోధించబలసిన పని లేదని, నేను క్రింద కూర్చుని, లేఖనముల చదువుకొని నిజం తెలుసుకుని పైకి లేచాను. వారు దీనిని ముఖ్యంగా నమ్ముతారు. ఎందుకంటే ఈ లేఖనము ద్వారా :

యోహాను వ్రాసిన మొదటి పత్రిక :27

అయితే ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు బోధింపనక్కరలేదు, ఆన ఇచ్చిన అభిషేకము సత్యమే గాని అబద్ధము కాదు, అది అన్నిటిని గూర్చి మీకు బోధించుచున్న ప్రకారముగాను, ఆయన మీకు బోధించిన ప్రకారముగాను, ఆయనలో మీరు నిలుచుచున్నారు. ఈ లేఖనము ఏమి చెప్పుచున్నదంటే అదే ఆశీర్వాదము నీకు అన్ని విషయాలు గూర్చి బోధింపనక్కరలేదు. ఇది ఒక నిజం, కాని యేసుక్రీస్తు శరీరము నందలి ఒక భాగమైన మనము పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుందో తెలుసుకొనకపోయినట్లయితే వేరొక వ్యక్తి తాను తెలుసుకొనిన జ్ఞానము ద్వారా మీరు జ్ఞానాన్ని పొందవలసియున్నది. ఇందును గురించి మినహాయింపు లేదు. ఇది ఎలా ఉంటుందంటే కళాశాలకువెళ్ళిన విద్యార్ధికి ఒక పుస్తకము చదువుకొనుటకు ఇవ్వబడి, అక్కడ ఒక ఉపాధ్యాయుడు ఒక పరభాష నీకు బోధించునట్లు, నీవు నిజంగా దానిని అర్ధం చేసుకొనలేకపోవుచున్నట్లు, అప్పుడు నీవు ఆ పుస్తకాన్ని చదివి నీ జ్ఞానముతో అర్ధం చేసుకొని, ఉపాధ్యాయుడు ఏమి చెప్పుచున్నాడో తెలుసుకొనుట వలన శిక్షణలో తప్పులు జరుగును, ఎందుకని? ఎందుకంటే నీవు పుస్తకము చదువలేదు లేక ఉపాధ్యాయుడు చెప్పినది విషయము అర్ధం చేసుకొనలేదు కాబట్టి క్రీస్తు శరీరము నందలి భాగమైన మనము, ముఖ్యంగా దాని నాయకులు పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుందో తెలిసిన మనుషుల వద్ద కూర్చొని "ఆత్మ సంబంధ విషయములు ఆత్మ సంబంధమైన వాటితో" పోల్చి తెలుసుకొనవలసి ఉంది. పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుందో తెలిసిన వ్యక్తి అది ఏ విధంగా బోధిస్తుందో దానిని గూర్చి తెలియపరచగలడు. దేవుడు మనలను ప్రేమించుచున్నాడు. పరిశుద్ధాత్మ బోధించు విషయములు తెలుసుకొనలేని వారి వలె ఉండుటను ఆయన కోరుకొనుట లేదు. ఆయన వాక్యంలో, దేవుని యొక్క నిగూఢమైన నియమములు,

పరిశుద్ధాత్మను ఏ విధంగా బోధిస్తుంది అనే విషయాలు మనకు తెలిపాడు.

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:12,13 ఐఎల్‌టి

“దేవుని వలన మనకు దయ చేయబడిన వాటిని తెలుసుకొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పున మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము”. ఆత్మ సంబంధమైన విషయములను గూర్చి బైబిలు తెలిపినది. ఈ యొక్క చోటనే కాదు. ఆత్మ సంబంధమైన విషయములను మిక్కిలిగా తెలుసుకోవలెనంటే రోమీయులకు వ్రాసిన పత్రిక చదువవలసినది.

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:5

“శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సునుంతురు, ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనస్సునుంతురు”. తేలిక భాషలో, దేవుడు ఇక్కడ ఏమి చెప్పుచున్నాడంటే పరిశుద్ధాత్మను అనుసరించాలంటే నీవు శ్రద్ధ వహించి పరిశుద్ధాత్మ విషయములపై ధ్యానము చేయాలి. ఆ విషయాలు (బహుమానములు) పరిశుద్ధాత్మ ఈయబడినవి వాస్తవమైన విషయాలు. ఒకమాట, ఒక కల, లేక ఒక దర్శనము లేక ఆత్మ సంబంధమైన విషయాలు పరిశుద్ధాత్మ వలన ఏర్పడినందున వాటిని మనము వాస్తవమైన పదార్ధములుగా స్వీకరించవలెను. నా అనుభవంతో బహువచనాలు (విషయాలు) (జ్ఞానము, అవగాహన, ఆత్మను గూర్చి తెలుసుకొనుట మరియు ప్రవచనము) ఒక మాటలో ఒక కలలో లేక ఒక దర్శనంలో ప్రత్యక్షమగుతవి. మిక్కిలి అద్భుతమైన విషయము “ఆత్మ సంబంధమైన విషయములను” అనుసరించుట వలన సంభవించును, విమోచనము ఎందుకు సంభవిస్తుందంటే పరిశుద్ధాత్మ నిజాన్ని తెలయపరుస్తుంది కనుక దేవుడు తప్పుగా ప్రవచించి ధర్మశాస్త్రాలను మరియు అబద్ధములను అధిగమించును, మరికొన్ని విషయాలు తెలుసుకొనవలసియున్న దేవుని మనిషి అయిన పేతురు ఇందుకు ఒక మంచి ఉదాహరణ. కొర్నేలికి సంబంధించిన కథలో పరిశుద్ధాత్మ పేతురుకు బోధించుటను మనుమ చూస్తాము. పేతురు అపోస్తలుల కార్యములు 10:9 నుండి మొదలుపడదాము. 9. మరనాడువారు ప్రయాణమై పోయి పట్టణమునకు సమీపించినప్పుడు పగలు ఇంచుమించు పంద్రెండు గంటలకు పేతురు ప్రార్ధన చేయుటకు మిద్దె 10. మీదికెక్కెను. అతడు మిక్కిలి ఆకలిగొని భోజనము చేయగోరెను, ఇంటి 11. వారు సిద్ధము చేయుచుండగా అతడు పరవశు డై ఆకాశము తెరువబడుటయు నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటి వంటి యొక విధమైన పాత్ర 12. భూమి మీదకి దిగివచ్చుటయు చూచెను. అందులో భూమి యందుండు సకలవిధములైన చతుష్పాద జంతువులను, ప్రాకు పురుగులను, ఆకాశ పక్షులను ఉండెను. అప్పుడు – పేతురు, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దమతనికి 13. వినబడెను. అయితే పేతురు –వద్దు ప్రభువా, నిషిద్ధమైనది, అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడును తినలేదని చెప్పగా – దేవుడు పవిత్రము చేసిన వారిని నీవు నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని మరల రెండవమారు ఆ శబ్దము అతనికి వినబడెను. ఈలాగు ముమ్మారు జరిగెను వెంటనే ఆ పాత్ర ఆకాశమున 16.కెత్తబడెను. పేతురు పరిశుద్ధాత్మ విషయములను దర్శనంలో మొట్టమొదటగా చూచాడు. మీరు చదువగా మీరు పరిశుద్ధాత్మ పేతురుతో ఏ విధముగా సంబంధము



కలిగియున్నది చూడగలరు. ఇప్పుడు పేతురు దర్శనాన్ని అర్ధం చేసుకొనలేకపియానాడు. దేవుని వాక్యానికి సంబంధించి పేతురు యొక్క ప్రకటనను మనము చూచుచున్నాము. ఒక నిజాన్ని పేతురు తెలుసుకోలేకపోయినాడు. చూడండి, పేతురు చిట్టచివరకు అర్ధం చేసుకోగలిగేంతవరకు “ఆత్మ సంబంధమైన విషయాలు”కు ప్రవేలాడుతూనే యున్నాడు. పేతురు తనకు కలిగన దర్శనమేమై యుండునో అని తనలో తనకు ఎటు 17 తోచకయుండగా, కొర్నేలి పంపిన మనుష్యులు సీమోను ఇల్లు ఏదని విచారించి తెలుసుకొని, వాకిట నిలిచి ఇంటి వారిని పిలిచి – పేతురు ఆ దర్శనమును గూర్చి 19 యోచించుచుండగా ఆత్మ – ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదుకుచున్నారు. నీవు లేచి క్రిందికి దిగి, సందేమింపక వారితో కూడ వెళ్ళుము. నేను 20 వారిని పంపియున్నానని అతనితో చెప్పెను. పేతురు ఆ మనుష్యుల యొద్దకు 21 దిగి వచ్చి – ఇదిగో మీరు వెదకువాడను నేనే, మీరు వచ్చిన కారణమేమని అడిగెను. అందుకు వారు నీతిమంతుడును, దేవుని భయపడువాడును, యూద 22 జనులందరి వలన మంచి పేరు పొందినవాడునైన శతాధిపతియగు కొర్నేలియను ఒక మనుష్యుడున్నాడు. అతడు నిన్ను తన ఇంటికి పిలువనంపించి నీవు చెప్పు మాటలు వినవలెనని పరిశుద్ధ దూత వలన బోధింపబడెనని చెప్పిరి. అప్పుడు అతడు వారిని లోపలికి పిలిచి అతిధ్యమిచ్చెను. మరునాడు అతడు లేచి, వారితో కూడ బయలుదేరెను. యొప్పే వారైన 23 కొందరు సహోదరులను వారితో కూడా వెళ్ళిరి. మరునాడు వారు కైసరియలో 24 ప్రవేశించిరి. అప్పుడు కొర్నేలి తన బంధువులను ముఖ్య స్నేహితులను పిలిపించి వారి కొరకు కనిపెట్టుకొనియుండెను. పేతురు లోపలికి రాగా కొర్నేలి 25 అతనిని ఎదుర్కొని అతని పాదముల మీద పడి నమస్కారము చేసెను. అందుకు పేతురు– నీవు లేచి నిలువుము, నేను కూడా నరుడనే అని చెప్పి అతని 26 లేవనెత్తి అతనితో మాటలాడుచు లోపలికి వచ్చి, అనేకులు కూడియుండుట 27 చూచెను. అప్పుడతడు – అన్యజాతివానితో సహవాసము చేయుటయైనను, 28 అట్టి వానిని ముట్టుకొనుటయైనను యూదునికి ధర్మము కాదని మీకు తెలియును. అయితే ఏ మనుష్యుడు నిషేదింపదగినవాడనియైనను యూదునికి ధర్మము కాదని మీకు తెలియును. అయితే ఏ మనుష్యుడు నిషేదింపదగినవాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదని దేవుడు నాకు చూపించియున్నాడు. దేవుడు చిత్రించు ప్రకటించు “చిత్రము” పై భాగము నుండి ప్రారంభించాడు. ఎందుకంటే అతడు ఒక అన్యజీవుల గృహములోకి ప్రవేశించాడు. అది అపవిత్రమని చెప్పబడింది. కాని అతనికి ఆత్మకు సంబంధించి రెండవ అనుభవం కలగలేదు. కాబట్టి దేవుడు కోరినవ ఇధంగా అతడు నీతికి సంబంధించిన మొత్తం ఇప్పటివరకు తెలుసుకొనలేకపోయాడు. 29 కాబట్టి నన్ను పిలిచినపుడు అడ్డమేమియు చెప్పక వచ్చితిని గనుక ఎండఉదనిమిత్తము నన్ను పిలువనంపితిరో అడుగుచున్నానని వారితో చెప్పెను? ప్రభువు యొక్క ఆత్మ చెప&ఇప కొర్నేలి యొక్క జీవితంలో చేసినప్పటి నుండి పేతురు వినుట ప్రారంభించి “ఆత్మ సంబంధమైన విషయాలు” అను రెండవ విషయాన్ని పరిశీలించెను. 30. అందుకు – నాలుగు దినములు క్రిందట పగలు మూడు గంటలు మొదలుకొని యీ వేళ వరకు నేను ఇంట ప్రార్ధన చేయుచుండగా ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన 31 వాడొకడు నా యెదుట నిలిచి – కొర్నేలీ, నీ ప్రార్ధన వినబడెను. నీ ధర్మకార్యములు దేవుని సముఖమందు జ్ఞాపకముంచబడి

32 యున్నవి గనుక నీవు యొప్పేకు వర్తమానము పంపి పేతురు అను మారు పేరు గల సీమోనును పిలిపించుము. అతడు సముద్రపు దరిన్ను చర్మకారుడైన సీమోను ఇంట దిగియున్నాడని నాతో చెప్పెను. వెంటనే నిన్ను పిలిపించితిని. నీవు వచ్చినది మంచిది ప్రభువు నీకు ఆజ్ఞాపించిన పన్నియు వినుటకై ఇప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడియున్నామని చెప్పెను. కొర్నేలి కథ వినిన తరువాత ప్రభువు యొక్క ఆత్మ ఏమి చేసింది. పేతురు చిట్టచివరి మరియు పూర్తి ప్రకటన పొందాడు. "ఒకటికి మరియొకటి కలిపి" ఆయన మనస్సులో అన్ని విషయాలు ఒకదానికి వేరొకటి విధముగా సంబంధము కలిగియున్నది. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:13 బహుశా ఆయనకు కలిగిన అసలైన దర్శనంలో జంతువులు భూమి మీదకు దిగి వచ్చుచున్నట్లు మరియు దేవుని యొక్క ఆ వాక్యాలు "మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో కాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచూ ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము" కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:13,34. "అందుకు పేతురు నోరు తెరచి ఇట్లనెను. దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను". పేతురు ఒక ప్రకటనను చూచియున్నాడు. అతని మనసులోనికి గొప్ప వెలుతురు ప్రవేశించింది. దేవుడు ఆ చిత్రాన్ని వేయటం పూర్తి చేశాడు. ఇప్పుడు అన్యజనులు రక్షింపబడునట్లుగా ఆయన చూచున్నాడు. కోర్నేలి జీవితంలో ఏమి జరిగిందో ఈ విషయం స్పష్టంగా చెప్పబడింది. తరువాత అధ్యాయంలో పేతురు కోర్నేలితో ఏమి జరిగినది చెప్పుచున్నాడు.

### అపోస్తలుల కార్యములు 11:13,14

"మేము కోర్నేలి ఇంట ప్రవేశించితిమి. అప్పుడతలు – నీవు యొప్పేకు మనుష్యులను పంపి పేతురు అను మారు పేరు గల సీమోను పిలిపింపుము. నీవును నీ ఇంటి వారందరు నీ మాటల వలన రక్షణ పొందుదులో ఆ మాటలు అతడు నీతో చెప్పునని, తన ఇంటి నిలిచి తనతో చెప్పిన ఒక దేవదూతను చూచిన సంగతి మాకు తెలిపెను". పునాది వేయబడినటువంటి నిజము పరిశుద్ధాత్మచే అతనికి చెప్పబడెను. పేతురు దానిని నమ్మియుండెడివాడు కాడు. ఆ చ్ని ధ్వనిని విని, ఎందుకంటే అది అతని మతమునకు నమ్మికకు విరుద్ధము కనుక అతడు ఏసుక్రీస్తుతో ఉన్నప్పటికి నేటివరకు అర్ధం చేసుకొనలేకపోయాడు. పరిశుద్ధాత్మ ఆత్మ సంబంధమైన విషయములు ఉపయోగించి ఆయనకు బోధించవలసియున్నది. కొన్ని సందర్భాలలో పరిశుద్ధాత్మ మన పట్ల శ్రద్ధగా ఉంటుంది. పౌలునకు ఇదే విధముగా బోధించబడిది. ఈ విషయం తెలుసుకొనుటకు మనము ఎపెసీయులకు వ్రాసిన పత్రిక 3వ అధ్యాయం, 3వ వాక్యం నుండి 6వ వాక్యం వరకు చదువుకొనవలసియున్నది. కృప విషయమైన ఏర్పాటును గూర్చి మీరు వినియున్నారు. ఎట్లనగా క్రీస్తు మర్మము దేవదర్శనము వలన నాకు తెలియపరచబడినదని సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివిన యెడల దానిని బట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మమిప్పుడు ఆత్మ మూలముగా దేవుని పరిశుద్ధులగు అపోస్తులులకును, ప్రవర్తలకును బయలుపరచబడి యున్నట్లుగా పూర్వకాలముల యందు మనుష్యులకు తెలియపరచబడలేదు". పౌలు ఏమి చెప్పుచున్నాడంటే ఈ విషయాన్ని ఆయన కొర్నేలి ఇంటియందలి పేతురు వలన అన్యజనులు



రక్షింపబడుదురు అను విషయాన్ని తెలుసుకొన్నవని చెప్పుచున్నాడు. 5వ వాక్యంలో పౌలు ఏమి చెప్పుచున్నాడంటే ఈ విషయము పవిత్రమైన అపోస్తులులకున్న, ప్రవక్తలకు పరిశుద్ధాత్మ వలన చెప్పబడినది. పౌలు ఈ ప్రకటనను తెలుసుకొనుటకు ఆయన యొక్క మనసును ఉపయోగించవలసియున్నది. 4వ వాక్యంలో "తెలివి" అనే మాటకు క్రిందిభాగమున గీత గీచియున్నాను. స్ట్రాంగ్స్ ఎగ్జాస్టివ్ కంకార్డెన్స్ ఆఫ్‌ది బైబిల్‌నందు "తెలివి" అనే మాటకు అర్ధమేమనగా, తెలివి (4907) – మనసును కేంద్రీకరించుట. కాబట్టి 4వ వాక్యంలో మనం ఏమి చేస్తున్నామంటే తెలివి అనే మాటను ఉపయోగించి పౌలు కొన్ని "ఆత్మ సంబంధమైన విషయముల"ను కలిపి, అదే ప్రకటనను కొర్నేలి ఇంటియందు పేతురు వలన పొందెను. అపోస్తులుల మధ్య ఈ విషయం ధృవపరచబడింది.

## అన్యజనులు రక్షింపబడుదురు

దిగువ తెలియపరచిన విషయాలు, పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుంది అనే దానికి సంబంధించి నా యొక్క సొంత ఆలోచనలతో వ్రాయబడినవి.

ఒకరోజు దర్శనంలో నన్ను నేనే చూచాను.– ఒక చర్చికి ఎదురుగా గొప్ప జనసమూహం మధ్య నిలువబడినట్లుగా ఏదైనా చేయాలి అనే ఆలోచనను నేను ఇష్టపడలేదు. నేను ఆ గొప్ప జనసమూహం మధ్య ఉండుట నాకు ఇష్టము లేదు. కాబట్టి ప్రభువుని నేను ఒక ప్రశ్న వేశాను. "ప్రభువా ఒకవేళ నేను మాట్లాడవలసి వస్నే నేను ఏమి చెప్పాలి? ఆయన సమాధానమిచ్చాడు. "నీ కళ్ళతో నీవు ఏమైతే చూచావో, నీ అనుభవాల నుండి దేనినైతే నీవు నమ్మావో అదే నిజం". పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుంది అనే దానికి దేవుడు నాకు చెప్పిన పై విషయాలే మాదిరి. నా కళ్ళతో నేను చూచినది దర్శనములు కలలు పేతురు వలె నేను వేటినైతే చూచానో, వాటికి సంబంధించి పూర్తి జ్ఞానాన్ని పొందక ప్రకటించలేకపోవుచున్నాను. నేను ఇంకా ఎన్నో దర్శనాలు, కలలు, అనుభవాలు చూడాలి. కొంతమంది సంవత్సరాల కాలం తీసుకుంటారు. కొంతమందికి రోజులు చాలు, పరిశుద్ధాత్మను నా కొరకు ఎన్నో విషయాలు నాకు బోధించింది కాబట్టి నా యొక్క రచనల్లో మీరు 'ఆత్మ సంబంధమైన విషయాలు" ఎన్నింటినో చూడగలరు. నా రచనలతో నేను "ఆత్మ సబంధమైన విషయాలకు" సంబంధించి ప్రతిదానికి ఒక గుర్తు ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. తెరచియున్న తపాలా పెట్టెను ఎన్నుకున్నాను. అందులో ఒక ఉత్తరం ఉంచాను. ఎందుకంటే ప్రతి "ఆత్మ సంబంధమైన విషయము" ఏ రూపంలో ఉన్నప్పటికి అది ఒక ఉత్తరం మాట దేవుని నుండి వచ్చినట్లు. ఇది ఎంత ముఖ్యమైనది అనేది తెలుసుకొనటానికి కొంత సమయం పట్టవచ్చు. కాని పరిశుద్ధాత్మ మనకు బోధిస్తుంది. అంతేకాని మనము మన సొంత అవగాహనపై ఆధారపడరాదు. నీతిని నీవు చూస్తున్నప్పుడు అందరిలో సామానత్వం ఒక తాళపు చెవిలాంటిది. "ఏదైనా విషయం ఆకస్మాత్తుగా అది సామాన్యమైనదని తోచినపుడు అది నిజమనిపిస్తుంది". దేవుని నుండి నేను పొందిన ప్రతి ప్రకటన ఆ విధంగా నన్ను తాకేది. అటువంటివి నాక ఎన్నో కలిగినవి. "కాని దేవుడు మిక్కిలి సామాన్యుడు. నమ్ముటకు వీలులేనంత సామాన్యుడు". ఏసుక్రీస్తు నందలి సామానత్వాన్ని గురించి బైబిలు చెబుతుంది. దేవుడు అనగా ఏమిటో ఆయన వాక్యంలో నుండి మనము తెలుసుకోవలసియున్నది. ఆ మాటలకు వెనుక గల ఆయన ఆలోచనలను మనము అర్ధం చేసుకోవలసియున్నది. ఎందుకంటే మాటలకు

అర్థాలు మారతాయి. కొన్ని సందర్భాలలో, కొన్ని సమయాలలో ఉదాహరణకు నేను ఉన్నత పాఠశాలలలో ఉన్నప్పుడు "ఉల్లాసముగా నున్న" అనే పదానికి అర్థం, ఇప్పుడు మనము అర్థం చేసుకొనేదానికి పూర్తిగా విభిన్నమైనది. "ఆత్మ సంబంధమైన విషయాలు"ను తరువాత మనము అనుసరించినట్లయితే ఒక ముఖ్యమైన లాభం ఉంది. అదేమంటే మన ఆత్మకు, పరిశుద్ధాత్మకు గల తేడాను గుర్తించవచ్చు. మనం తెలుసుకోవలసిందేమంటే అది ఆయనకు ఆత్మకు, పరిశుద్ధాత్మకు గల తేడా తెలుసుకోవటం, అదేదో కాదు ఆత్మ, ఆత్మ మరియు మాంసములుగా విభజన చేయటం. కాని మన ఆత్మ మరియు పరిశుద్ధాత్మను విభజన చేయటం చాలా కష్టం. దిగువ తెలిపిన లేఖనము ఆ తేడాని తెలియజేస్తుంది.

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:16

"మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మలో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు" కొన్ని సంవత్సరాల క్రితం దేవుడు నాకు ఒక కల ఇచ్చాడు. ఎంతోమంది క్రైస్తవులు, చేయు మాదిరిగా, నేను ఏ విధంగా చెప్పాలనుకుంటున్నానో అదే విధంగా చెపుతున్నాను. కానీ అప్పుడు ప్రభువు ఏమని చెప్పాడంటే "అది నీ ఆత్మ, నాది కాదు" అది నిజమైన వ్యాఖ్యానము నా ఆత్మకు వ్యతిరేకముగా ఉన్నది. ఆ సందర్భములో నాకేమి తెలిసిందంటే 'ఆత్మ సంబంధమైన విషయాలు ఆత్మ సంబంధమైన వానితో' పోల్చుకొనరాదని, "ఆత్మ సంబంధమైన విషయాలు"ను అనుసరించినట్లయితే నీవు మనుష్యుని ఆత్మకు, దేవుని ఆత్మకు గల తేడా తెలుసుకోగలవు. దేవుని అనుసరించుటలో విజయం పొందుటకు ఇది తప్పనిసరి. నేను మీకు ఇది ఒక తమాషా ఆట అని నేను చెప్పటం లేదు, బైబిల్ చెబుతుంది. మన శరీర సంబంధమైన మనసులు దేవుని విధివిధానాలకు వ్యతిరేకమని, క్రీస్తు శరీరమందు భాగమైన మనము ఏమి చేస్తున్నాము? వ్యక్తిగతంగాను, సామూహికంగాను "ఆత్మ సంబంధమైన విషయాలను" అనుసరించాలని, ఇది చాలా ముఖ్యం ఎందుకంటే అదేమిటో మీకు తెలియదు, మీరు చూచియుండదరు. దేవుడు నన్ను అభిషేకించినపుడు నేనొక చర్చిని దర్శించేవాడిని. అక్కడ ప్రజలు "ఆత్మ సంబంధమైన విషయాల" గురించి పోట్లాడుకొనుచున్నారు. ఒక వ్యక్తి అన్నాడు. ఎవరికి తెలియదు. చివరికి అందును గురించి వారేమి చేయలేకపోయారు. తరువాత ఆ పాస్టరు గారిని నేను అడిగాను ఆ యువకుడి గురించి చర్చిలో ఆయన ఏమి చేస్తాడో తెలుసుకొనగోరాను. ఎందుకంటే దేవుడు ఆ వాక్యాన్ని ఆ వ్యక్తికి ఎందుకు ఇచ్చాడో తెలుసుకోవాలనే ఉత్సాహంతో నేను ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నదేమంటే సమావేశంలో లేఖనము గురించి ఆ విధంగా చర్చించటం తప్పుకాదు. కానీ పాస్టరు గారు ఏదైతే చేశాడో అది మాత్రం తప్పు. ఆ పాస్టరుగారు ఏమి చెప్పాడంటే, తాను ఆ లేఖనాన్ని ఎన్నడూ అర్థం చేసుకోలేదని, ఆ యువకుడు క్రొత్త క్రైస్తవుడని, పాస్టరుగారికి ఆ యువకుడు దేవుని నుండి విన్నాను అన్న మాటకు సంబంధించి ఖచితత్వం లేదు. ఈ విషయం నన్ను ఎంతగానో బాధించింది. ఎందుకంటే నేను ఆ చర్చిలో ఏ పదవిలోనుండి ఏ విషయము ఇందుకు సంబంధించి చేయలేను కాబట్టి వాస్తవంగా మొత్తం సంఘం విచారించాలి. దేవుని నుండి అవగాహన కోరాలి. ఏమైనప్పటికి వారు శిక్షణ పొందినవారు కాదు ఈ రెండవ "ఆత్మ సంబంధమైన విషయాలు" పొందటానికి కాబట్టి దేవుడు దానిని ఎందుకు ఇచ్చాడో వారు చూడాలి. "ఆత్మ సంబంధమైన విషయాలు"ను దూరముగా



పారవేయటం తప్పు. దేవుడు ఎల్లప్పుడు దానిని ఒక ఉద్దేశ్యముతో ఇస్తాడు కాబట్టి దేవుడు నన్నుపయోగించుకొని వారికి నా ద్వారా ఒక అవగాహన కల్పించియుండవలసింది. అటువంటి అవకాశం లేదు. ఎందుకంటే వారు దానిని బయటకు విసిరవేశారు. "వారు పాపను స్నానపు నీటితో బయటకు విసిరివేశారు" ఈ లేఖనము ఏమైయున్నది?

లూకా 13:24-27

24. ఆయన వారిని చూచి ఇరుకు ద్వారమున ప్రవేశింపపోరాడండి. అనేకులు ప్రవేశింప జూతురుగాని వారి వలన కాదు మీతో చెప్పుచున్నాను. ఇంటి యజమానుడు 25 లేచి తలుపు వేసిన తరువాత మీరు వెలుపల నిలిచి తలుపను తట్టి అయ్యా, మాకు తలుపు తీయమని చెప్పనారంభించినపుడు ఆయన మీరెక్కడివారో 26 మిమ్మును ఎరుగని ఉత్తరము మీతో చెప్పును. అందరకు మీరు – నీ సముఖమందు మేము తిని త్రాగుచుంటిమే. నీవు మా వీధులలో బోధించితివే అని చెప్పసాగుదురు. అప్పుడాయన మీరెక్కడివారో మిమ్మును ఎరుగనని మీతో చెప్పుచున్నాను. అక్రమము చేయు మీరందరు నా యొద్ద నుండి తొలగిపొండని చెప్పును. చర్చిలో ఆ యువకుడు సండేస్కూలు డిపార్టుమెంటులో పనిచేస్తాడు. ఆ చర్చి పరిశుద్ధాత్మ బోధించిన ప్రకారం ముఖ్యముగా శ్రద్ధతను కొనవలసియున్నదని నాకు తెలుసు ఎందుకంటే ప్రభువు ఈ లేఖనాలను గురించి నాకు బోధించాడు కనుక.

మీరు, నేను మనకు ఏదైతే తెలియలేదో దానిని గురించి మనము తెలుసకొనలేము. మనము దానిని తెలుసుకొను అవసరమున్నది. కాబట్టి మనము ఏ వస్తువైనను బయటకు విసిరివేయరాదు. మన యొక్క స్వంత అవగాహన పై ఆధారపడి దానిని ఒక అరపై ఉంచండి. అక్కడే వదలివేయండి. దాని గురించి ధ్యానించండి. ప్రభువు కొరకు నిరీక్షించండి. మీ అవగాహన పై ఆధారపడకండి. ఆయనపై ఆధారపడండి. రెండవ "ఆత్మ సంబంధ విషయాలు" కొరకు నిరీక్షించండి. ఈ పాస్టరుగారు తన యొక్క అవగాహన శక్తిపై పూర్తిగా ఆధారపడినాడు. ఆయన ఆత్మను అందరకు చూపించినాడు. "ఆత్మ సంబంధ విషయాలను" పారవేసినాడు. మనము పేతురు వలెఉండాలి. ఎందుకంటే ఆయన తన మనస్సును "ఆత్మ సంబంధమైన విషయాలపై" ఉంచినందున తరువాత "ఆత్మ సంబంధమైన విషయాలు"ను గుర్తించినాడు అందువలన అవగాహన పొందినాడు. మీరు "ఆత్మ సంబంధమైన విషయాలు" ప్రక్కన పెట్టినట్లయితే క్రైస్తవులు మీ మీదకు వ్యతిరేకముగా వస్తారు. లేఖనము నందు తెలిపిన ఈ క్రైస్తవులు శరీర సంబంధమైన మనసులు గలవారు. వారు దేవునితో శత్రుత్వం వహించారు. దానిని తెలుసుకొనకుండా (రోమీయులకు వ్రాసిన పత్రి 8:6,7). "ఆత్మ సంబంధమైన విషయాలపై" శ్రద్ధ వహించటం అవసరం. ఎందుకంటే ఆత్మ నిన్ను హెచ్చరిస్తూ జీవితాన్ని తీసుకువస్తుంది. నీకు బోధిస్తుంది. నీకు మార్గదర్శనం చేస్తుంది.

నేను కుటుంబాన్ని ఎరిగియున్నాను. వారికొక కుమార్తె ఉంది. ఆవిడ భయంకరముగా చంపబడినది. కలలో వారిని హెచ్చరించడమైనది. చర్చి దేవుని యొక్క "ఆత్మ సంబంధమైన విషయాలను" గూర్చి సక్రమంగా బోధించియున్నట్లయితే ఆ బాలిక చావు నుండి రక్షింపబడియుండేది. కాని చర్చి ప్రాథమికంగా శరీర సంబంధమైన మనస్సు కలిగియుండి ఎందుకంటే వారు "ఆత్మ సంబంధమైన విషయాలను" గురించి శ్రద్ధ తీసుకొనరు కాబట్టి

"తరువాత అనుసరించటం" అనేది ప్రభువుని గూర్చి వినటం కంటే గొప్పది.

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:5

"శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సునుంతురు. ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనస్సునుంతురు"

"ఆత్మ సంబంధ విషయాలను" అనుసరించినట్లయితే అది పరిస్థితి అంతమునందు జీవితాన్నిస్తుంది. దేవుడు జరగనున్న సంగతులను గూర్చి హెచ్చరించుచూ, మనము దేనిని చేజార్చుకుంటున్నామో దానిని చూపుటకు ప్రయత్నించుచున్నాడు. కాబట్టి దానిని మనము అర్థం చేసుకోవాలి. ఆయన దానిని భాగాలుగా, ఇక్కడ కొంచెము, అక్కడ కొంచెము ఇస్తాడు కాబట్టి అవగాహన తరువాత వస్తుంది. అంతేగాని పై తెలిపిన మొదటి "ఆత్మ సంబంధమైన విషయాలు" తెలుసుకొనినంత తొందరగా కాదు.

1980 సంవత్సరాలలో దేవుడు 200మంది మనుష్యులకు వాక్యములనిచ్చి వారిని నడిపినాడు. వారు మినిస్ట్రీలో యున్నారు. వారు చర్చీలు రక్షణ పనివారల గురించి తెలుసుకొనుటలో ఒక సమస్య ఉన్నదని చెప్పుచున్నారు. అయితే దేవుడు వారు తెలుసుకొనని విషయములకు వారిని నడిపించుచున్నాడు. పేతురును ఆయన నడిపినట్లు, దేవుడు పేతురుకు బోధించిన విధముగా పరిశుద్ధాత్మ వారికి బోధించవలసియున్నది. ఒక ప్రముఖ వ్యక్తి దేవుని వేదికపై నుండి చెప్పాడు. దేవుడు ఆయనతో ఆయన బలిపీఠం రక్షణ పొందని ప్రజలు ఉన్నారని తనతో చెప్పినట్లు ఆయన చెప్పాడు. ఆ విషయాలన్నింటిని అర్థం చేసుకొనుటకు దేవుడు నాకిచ్చిన దర్శనాన్ని గురించి మీతో పంచుకుంటారు.

నేను వేదికపై ప్రభువు వద్ద ఉన్నాను. ఒక తెల్లని పలకంపై ఒక చిత్రం నాకు, దేవుని మధ్యన ఉన్నది. దేవునికి ముందు భాదగంలో, క్రింది వరుసలో కొందరు ప్రజలు ప్రత్యేకమైన దుస్తులు ధరించి కుర్చీలలో కూర్చొనియున్నారు. దేవుడు వారికి ఒక వాక్యాన్ని ఇచ్చాడు. (వారి కొరకు) చేతిలో గుర్తు వేయుటకు ఉపయోగించే సాధనాన్ని పట్టుకొని వాక్యాన్ని బోధించుటకు సిద్ధంగా ఉన్నాడు. వారికి రెండవ ఆత్మ సంబంధమైన విషయాలు"ను గురించి చెప్పాడు. ప్రభువు నుండి వాక్యమును పొందిన పిమ్మటవారు ఒకరివైపు ఒకరు తిరిగి ప్రభువు వారికి ఇచ్చిన వాక్యాన్ని గూర్చి మాట్లాడుకొనుచున్నారు. ఆ మనుష్యులు మరల దేవునివైపు తిరుగుదురేమోనని దేవుడు ఎదురుచూచుటను నేను చూచాను. వారు ఆయన వంక తిరిగినట్లయితే ఆయన వాక్యం చెప్పుటకు సిద్ధపడినాడు. ఆయన కొద్దిసేపు ఎదురుచూచాడు. అప్పుడు ప్రభువు ఆగ్రహం పొందుటను చూచాను. ఆయన గోడకు బిగించియున్న చిత్రపటమును దాటి నా వైపు చూస్తున్నాడు. ఆయన కోపమును చూచి నేను వెనుకకు అడుగు వేశాను. ఆయన ఏమి చేయబోవుచున్నాడో నాకు తెలియదు. ఆయన వేదిక ముందు నుండి దాటుకొని వచ్చుచుండగా ఆకస్మాత్తుగా ఆయన చేతిలో రెండు సాంకేతిక వస్తువులు ఉన్నవి. అవి వేదికపై నుండి వచ్చిన రెండు సాంకేతిక వస్తువులను పోలియున్నవి. ఆయన వాటిని గురించి వారికి బోధించాలనుకున్నాడు. ఆయన ఆ రెండు వస్తువులను నా చాతిపై కొట్టి "నీవు ఒక్కడివి మాత్రమే వినవలసియున్నావు". ఆ తాకిడికి నేను వెనుకకు పడబోయాను. నేను పటం నిలుపుఒని ఆ రెండు బరువైన సాంకేతిక వస్తువులను నా ముంజేతులతో పట్టుకొనుటకు ప్రయత్నము



చేయుచున్నాను. ఆయన వారికి బోధించతలచిన ఆ రెండు సాంకేతిక వస్తువులు ఏమనగా దశాంశములచ్చు పనివారు మరియు రక్షణ పనివారు. పరిశుద్ధాత్మ పనివారలకు ఏ విధముగా బోధిస్తుందో అను జ్ఞానము లేకపోవుట వలన, ప్రభువు బోధించదలచిన ఆ విషయములను తెలుసుకొనుట యందు అక్కడి ప్రజలు జారవిడుచుకొనినారు. అర్థం చేసుకొనుటకు వారు దేవుడు చెప్పు దానిని వారు వినుటలేదు. ప్రభువు వాక్యాన్ని చెప్పుటయందు వారు శ్రద్ధ వహించినారు. ప్రభువు నాకు చెప్పిన ఒకే ఒక్క కారణమేమంటే "నీవు ఒక్కడివి మాత్రమే వినవలసియున్నది". ఆ దర్శనంలో నేనొక ప్రత్యేకమైన వ్యక్తిని కాకపోయినప్పటికి, ప్రత్యేకమైన అభిషేకము నేను పొందనప్పటికి, నేను శ్రద్ధ వహించి "ఆత్మ సంబంధమైన విషయాలు" గురించి తెలుసుకొన్నాను. నేను ఎల్లప్పుడు వాటిని నా వ్యాసాలలో తెలియచేస్తున్నాను. ఎందుకంటే ఆయన నన్ను ఈ విధంగా చేయమని సూచించాడు. పరిశుద్ధాత్మ జ్ఞానాన్ని ఇక్కడ కొంత, అక్కడ కొంత ఇస్తుంది.

దేవుడు నిజం, వాక్యం నిజం, కాని ఆ నిజం అర్థం చేసుకోవటం ఏమి శరీరం నుండి, పరిశుద్ధాత్మ బోధనాశక్తితో ఆత్మ సంబంధ విషయాలు ఆత్మ సంబంధమైన వాటితో పోల్చుతూ బోధిస్తుంది. ప్రతి విషయంలో ఒకే ఒక్క నిజం ఉంటుంది. అది దేవునికి మాత్రమే తెలుసు. దేవుడు ఆయన పరిశుద్ధాత్మను భూమి పైకి క్రుమ్మరించుచూ మనుష్యులను నడుపుటకు, బోధించుటకు ప్రయాసపడుచున్నాను. చర్చినందలి నాయకులు పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుందో తెలుసుకొనలేక పోవటం బాధ కలిగించే విషయం. చర్చి నాయకత్వం లేకుండా వంతెన నిర్మాణానికి ముందుగా రాదు. నాయకత్వం లేకుండా "ఆత్మ సంబంధ విషయాలు ఆత్మ సంబంధమైన వాటితో" పోల్చటం కుదరదు.

తరువాతి భాగం

**పనివారల అనుక్రమణ పట్టిక మరియు జీవితం అనే నది**

**పరిశుద్ధాత్మ ప్రవాహం**

ఇక్కడ కొంచెం, అక్కడ కొంచెం



(దేవుడు వీనిని మన ఇంటి తలుపులపై వ్రాయమని చెప్పినాడు)

సంఘములోనికి దేవుని నిరంతర ప్రవాహం

పనివారల అనుక్రమణ పట్టిక

## పరిశుద్ధాత్మ ప్రవాహం

### ఇక్కడ కొంచెం, అక్కడ కొంచెం

**(దేవుడు వీనిని మన ఇంటి తలుపులపై వ్రాయమని చెప్పినాడు)**

బైబిలు అను అనుక్రమణ పట్టిక, పరిశుద్ధాత్మ ప్రేరణతో మనుష్యుల వలన అది వ్రాయబడింది. దేవుని మార్గాలు మన మార్గాలు కాదు అన్న విషయం మనం జ్ఞప్తి యందుంచుకోవాలి. చేయవలసిన ప్రతి పనిని గురించి అనుక్రమణ పట్టికపై ఉంటుంది. పరిశుద్ధాత్మ ఏ విధంగా బోధిస్తుందో, నడుపుతుందో, నాయకత్వం వహిస్తుందో, దేవుని వాక్యాన్ని ఏ విధంగా మనము వ్యక్తిగతంగాను, సంఘము ద్వారాను స్థిరపరుస్తుందో వ్రాయబడి ఉంటుంది. అనుక్రమణ పట్టిక నొకదానిని సక్రమముగా ఉపయోగించవలెనంటే "ఆత్మ సంబంధమైన వానిని ఆత్మ సంబంధమైన వానితో" పోల్చుకొని దేవుని యొక్క నిరంతర ప్రవాహాన్ని అనుమతించాలి.

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:12,13

"దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవరికి తెలియవు. దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము"

అంతేగాక వాక్యంపై వాక్యం వ్రాయుటకు ఇది ఒక మార్గమైయున్నది. పరిశుద్ధాత్మ వలన నడుపబడుట, చర్చిలోను మన నిజ జీవితములోను బోధించుట ఒక మార్గమైయున్నది.

చర్చి వీనిని ఒక వాహనము వలె ఉపయోగించుకొని "ఇక్కడ కొంచెం అక్కడ కొంచెం" అనే దేవుడు చెప్పమను వానిని చిత్రించవలసియున్నది.

యెషయ గ్రంథం 28:10

"ఆజ్ఞ వెంబండి ఆజ్ఞ, ఆజ్ఞ వెంబండి ఆజ్ఞ – సూత్రము వెంబడి సూత్రము, సూత్రము వెంబడి సూత్రము – కొంత ఇచ్చట కొంత అచ్చట చెప్పుచున్నాడని వారనుకొందురు"

ఒక వ్యక్తి లేక ఒక సంఘము అనుసరించుటకు ఇది ఒక చిన్న మార్గం "ఆత్మ సంబంధ విషయాలు" అంతేకాని ఖండములోనికి వెళ్ళరాదు. అనుక్రమణ పట్టిక ఉనికి ఒక సంఘాన్ని లేక ఒక వ్యక్తిని యిద్దరి మధ్యలో శాంతిలోనికి నడిపిస్తుంది.

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:1

"కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందునన వారికి ఏ శిక్షావిధియు లేదు"

రోమీయులకు వ్రాసిన పత్రిక 8:6

"శరీరానుసారమైన మనస్సు మరణము, ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది"

చాలామంది ప్రజలు, రోమీయులకు వ్రాసిన పత్రిక 8:1

చదివిన మీదట, నీవు యేసుక్రీస్తునందున్నట్లయితే ఖండన లేదని, నీవు ఆయన యందు ఉన్నట్లయితే నీవు నీయంత నీవే ఆత్మ తరువాతనుందువు. ఇది నిజంగా ఏమి చెబుతుందంటే ఆత్మ తరువాత అనుసరించే క్రైస్తవులకు ఖండన లేదు. అప్పుడు 5వ వచనం ఏమి చెబుతున్నదంటే ఆత్మను తరువాత అనుసరించుటకు (అనగా పరిశుద్ధాత్మ క్రైస్తవుడైనవాడు మనస్సును మానసికంగా సిద్ధపడి, శ్రద్ధ వహించి" (ఆత్మ సంబంధ విషయములపై కేంద్రీకరించాలని బహువచనం, ఒకదాని కంటె ఎక్కువ. తరువాత అనుసరించటం, అంటే ప్రతిసారి నీవు దానిని సక్రమముగా పొందగలవు. కాని పెక్కు సందర్భాలలో అది నిజం, కానీ నీవు తరువాత అనుసరించినట్లయితే నీవు తప్పనిసరిగా విజయాన్ని సాధించగలవు.

నేను మీకుచెప్పేదేమంటే భౌతిక సంబంధమైన మనస్సు కలిగిన క్రైస్తవుడు అనుక్రమణ పట్టక తెలివితక్కువ అని ఆలోచిస్తాడు. ఇది లేఖనములు చెప్పు విషయం, భౌతిక సంబంధమైన మనస్సు కలిగి ఉండటం దేవునికి వ్యతిరేకము (రోమీయులకు వ్రాసిన పత్రిక 8:7).

అనుక్రమణ పట్టిక, నీవు వేరు మార్గములో పొందు విషయములను దేవుడు నీకు తెలియచేయును. కలలను గురించి మరుగైయున్న దేవని భాసను గూర్చి ఎన్నో పుస్తకములున్నవి. ఆయన వాని నుండి మాట్లాడతానని నేను అంగీకరిస్తాను. దేవుడు వానిని గూర్చి విడమరిచి చెప్పాడు. కాబట్టి నేను మీకు వానిని విడమరచి చెబుతాను. అదేమంటే ఆయన ప్రకాశము, భాషాంతర కరణము, అవగాహన ద్వారా రెండు అంతకంటే ఎక్కువ "ఆత్మ సంబంధమైన విషయాలు" తెలుసుకొనటం. అది ఎందువలన అనగా చిత్రాన్ని మీరు ఇంతవరకు పొందియుండలేదు. మీరు చూడని విషయం ఏదో కొంత ఉంది.


భౌతిక సంబంధమైన మనస్సు గల వ్యక్తి శరీరవాంఛ గలవాడై నమ్మిక, సంప్రదాయములకు బద్ధుడగునను అనుక్రమణ పట్టికను సక్రమంగా ఆచరించునట్లయితే, లోతైన విషయాలు అర్ధం చేసుకొనగలుగుతారు. మీరు మీకు తెలియకనే ఒక కందకంలో ఉన్నట్లయితే దేవుడు దానిని ఒక పాత్ర వలె ఉపయోగించి మిమ్ములను వెలుపలకు తెచ్చును. మనము పరిశుద్ధాత్మను జ్ఞప్తియందుంచుకొని అది మనకు తెలియని వానిని మనకు తెలియచేయుచున్నదని తెలుసుకోవాలి. నా అనుభవం ప్రకారం నా జీవితంలో కాలగమనంలో నిరూపించబడినదేమంటే, అనుక్రమణ పట్టికను పాటించుట అంటే దేవుని ఆత్మను మన ఆత్మను వేరుచేయటమే. దేవుడు మన అవగాహనను ఇచ్చుటకు అది ఒక మార్గం. సంఘ సంబంధమైన అనుక్రమణ పట్టిక సంఘానికి మార్గదర్శనం చేస్తుంది. ఎందుకంటే అనుక్రమణ పట్టికను ఆచరించుట వనల దేవుడు స్వేచ్ఛగా మన జీవితాలలోనికి ప్రవేశించి ఆయన మనకు ఏమి చేయదలచినాడు వ్రాసి స్థాపన చేయుట, లేఖనము ప్రకారం పరిశుద్ధాత్మ ఆయన ఇష్టము ప్రకారం ఇచ్చును. స్థాపించబడిన ఒక అనుక్రమణ పట్టిక ఆయన చేతిని విమోచించి మాట్లాడును. ఈ విషయమునకు సంబంధించి ఇంతకంటే ఎక్కువ చెప్పలేను.

అనుక్రమణ పట్టికను స్థాపించు విసయము నీవే ఆలోచించుకొనవలెను. అందరకు ప్రతి విషయము వ్రాసుకొనవలెను. అనుక్రమణ పట్టిక లేనివారు ఒక వ్యక్తి సాధారణంగా పొందే విషయాలు "ఈ కల దేవునిది కాదు ఎందుకంటే అందులో చెడు ఉంది కాబట్టి "లేక" ఆ వాక్యము సరిగాదు, కాబట్టి దానిని గూర్చి నేను శ్రద్ధ వహించను" దేవుడు ఒక పనిని పూర్తిగా ఎన్నడూ చేయడు. ఎందుకంటే చిత్రములోని ఒక భాగాన్ని మీరు పారవేస్తున్నారు కాబట్టి ఇది

వ్యక్తిగతంగాను, సంఘపరంగాను నిజం.

దేవుని ఆత్మ ఒక బొమ్మని సూచిస్తుంది. అది మనలను నీతి వైపు నడుపుటయే కాక, ప్రపంచ వ్యాప్తంగా దేవుడు ఏమి చేయుచుఅన్నడో తెలియచేస్తుంది. దిగువన అనుక్రమణ పట్టికకు సంబంధించి ఒక చిత్రాన్ని ఇవ్వటం జరిగింది. మొదట్లో దేవుడు మనకు ఒక సమస్యను ఇక్కడ కొంచెం అక్కడ కొంచెం చెప్పాడు.

బొమ్మ ఇవియన్నియు గోడపై బొమ్మ చిత్రించవచ్చు.




ఒక చిత్రాన్ని "ఆత్మ సంబంధ విషయాలను" చూపుతూ మాదిరి చిత్రించాలంటే, అది కాన్సాస్ రాష్ట్రము వలె ఉంటుంది. ఈ వ్యాసంలో కాన్సాస్ రాష్ట్రమునకు సంబంధించి 1989 సంవత్సరంలో ఒక వ్యక్తి ప్రవచించిన విసయం తెలుసుకుందాము. దానికి ఇక్కడ తెలియపరచుచున్నాను. మనము ఆ మాలు, కలలు మరియు దర్శనములు గుర్తునందుంచుకోవాలి. అవి పరిశుద్ధాత్మ యొక్క వేరు వేరు బహుమానములు.

"నేను కాన్సాస్ నుండి ప్రవక్తను సృష్టి చేసి బయటకు పంపును, ఈ ప్రాంతమును నా ఆత్మ పలుమార్లు సందర్శించును, నేను యీ రాష్ట్రములో ఏమి చేయబోవుచున్నది స్వర్గమును, భూమిని చూడగోరుచున్నాను".

దేవుని వాక్యమునకు సంబంధించి మిక్కిలి విద్యావంతులను సృష్టి చేయుదును. ఈ ప్రాంతము నుండి ఈ శతాబ్దమును త్రిప్పుటకు గొప్ప ప్రవక్తలు తమ తమ ధ్వనులు వినిపించులాగు, 21వ శతాబ్దంలో మరుగైయున్న వ్యక్తులను గురించి మీరు వినులాగున, వారు మహోన్నతుడైన దేవుని యొక్క దేవతా విగ్రహములను గూర్చి విందురు.

ఈ రాష్ట్రము యొక్క ఆర్థిక పరిస్థితిని మార్చుదును. అణగద్రొక్కబడిన ప్రాంతములు పైకి లేవబడును. కాన్సాస్ రాష్ట్రంలో చర్చి మరల బోధించుట మొదలు పెట్టులాగున చేయుదురు.


గత దినమున వేదాంత శాస్త్రముపై జరిగిన కొన్ని సంఘటనలు ఆకస్మాత్తుగా మారును. ఈ రాష్ట్రములోని చర్చి మోసము నుండి బయటకు తేబడును. ఎందుకంటే అది ఈ శతాబ్ది



అంతమున దేశమును పూర్తిగా ఇచ్చివేయుటకు ప్రయత్నము చేయుచున్నందున.

ప్రపంచమునకు సంబంధించిన ప్రజలు పొందుచున్న మరికొన్ని దర్శనములను గూర్చి తెలుసుకుందాం. నాకు తెలిసిన ఒక మనిషికి కలిగిన దర్శనమేమంటే స్వర్గం నుండి అగ్ని కాన్సాస్ రాష్ట్రము పైకి వచ్చునట్లు. అది క్రిందకు వచ్చిన పిమ్మట అన్ని వైపులకు వ్యాపించినట్లు ఈ వ్యక్తి సమ్మర్ కౌంటి నుండి క్రిందకు దిగినట్లు ఆ దర్శనము వలన తాను ఇక్కడ నివసించినట్లు" బహుశా ఆ అగ్ని దేవుని నుండి వచ్చిన పరిశుద్ధాగ్ని అయ్యుండి మానవుడు సృష్టిచేసిన ధర్మశాస్త్రము నుండి బయటకు వచ్చును. ఆ ప్రవక్త యొక్క కార్యలయము ఆయన యొక్క మందిరము, ఈ వాక్యము మరియు దర్శనము చక్కగా దేవుని వలన వాడుకొనబడును, బోధనలను మార్చి బోధించుట మోసాన్ని బయటకు తెచ్చి అగ్ని ఆర్పును. వాస్తవంగా, వాక్యము మరియు దర్శనము ఒకదానినొకటి అలంకరించుకొనును.

మరియొక్క వ్యక్తి యొక్క దర్శనము నందు ముద్ర వేయబడిన ఇనుము ముద్రవేయబడిన కాన్సాస్ రాష్ట్రమునకు దిగి, అగ్నిని లేపి దానిని ముద్ర వేయబడిన ఇనుము వలన ఆ అగ్ని అన్ని వైపులకు వ్యాపించినది. అది అనుమతిని పొంది చిత్రాన్ని ఇంకను అలంకరించుచున్నది. గుర్తు వేయబడిన అగ్ని శరీరాన్ని కాల్చుతుందని మనకు తెలుసు. ఏ విధముగానంటే వ్యభిచార గృహంలో ముఖ్యపాత్ర వహించెడివారుగా మచ్చవేయబడిన చర్చి. గుర్తు వేయబడిన అగ్ని యాజమాన్యత స్థాపిస్తుంది. మందిరము దేవునిది కావచ్చు. శుద్ధి చేయబడిన ఆయన మందిరాన్ని ఊహించవచ్చు. కాని వ్యభిచార గృహము కాదు.




ఇక్కడ నేను ఇంకొక దర్శనాన్ని కాన్సాస్ రాష్ట్రానికి సంబంధించి తెలియచేస్తున్నాను. ఆయన వృత్తములు అన్నియు ఒకదానికొకటి కలిపియుంచబడుటను చూచాడు. దీనిని నేను ఒక రహదారిని అన్ని నగరాలను సూచించుట పటము అనుకున్నాను. ఇది ఇంటర్‌నెట్టా? లేక ఏమిటి? అనుక్రమణ పట్టిక యందు కాన్సాస్ రాష్ట్రాన్ని చూస్తే, మాటలతో చెప్పుటకు వీలులేనంతగా సుందరమైన దృశ్యాలతో ఉన్నది. దానిని గూర్చి నాకు తెలియదు. అది దేవుని యొక్క పెద్ద చిత్రము నందు ఆయన ఏమి చేయబోవుచున్నది చూపుచున్నాడు. నేను దీనిని ఇందులో మీరు తెలుసుకొనుటకు గాను వ్రాయుచున్నాను. కాలక్రమేణ దానిని తీసివేయుట గాని లేక అర్థం చేసుకొనుటకు అలంకరించవలెను. ఎందుకంటే అది అనుక్రమణ పట్టికలో ఉన్నది కనుక.

మీలో ఒక అనుక్రమణ పట్టికను కలిగియున్నట్లయితే అది మీకు రక్షణ సాధనం వలె ఉపయోగిస్తుంది. నా యొక్క జీవితంలో మా సంఘము యొక్క అనుక్రమణ ఒక ప్రవక్తచే నడుపబడునట్టిదిగా పేరుపొందినదిగా గుర్తించబడినది. ఆయన నాకు ఇచ్చిన మాట పెద్ద ధ్వనితోను, చూచుటకు గొప్పదిగాను, తార్కకమైనదిగాను ఆ సమయంలో నాకు తెలియవచ్చింది. అయితే అది అనుక్రమణ పట్టికకు వ్యతిరేకముగా పనిచేయుచున్నట్లు నాకు స్వయముగా చెప్పబడింది. ఆ సమయంలో పేరుపొందిన ఆత్మ నా పరిస్థితులను పూర్తిగా ఆకళింపు

చేసుకొనినది. సాతాను నన్ను దేవుని ప్రణాళికకు దూరముగా తీసుకు వెళ్ళదలచినాడు. ప్రతి మందిరమునకు అనుక్రమణ పట్టిక అవసరమైయున్నది. అది దేవుని మార్గాన్ని అనుసరించుటు తప్పుడు ప్రవచనములను బహిరంగపరచుటకు ఉపయోగించును.

నేను మిమ్ములను కోరునదేమంటే మీరు "ఆత్మ సబంధ విషయాలతో" కాన్సాస్ రాష్ట్రంలో ఎంతో సాధారణమైన మాటలతో మరియు దర్శనములతో అలంకరించబడినది. దేవుడు ఆ సముదాయమును దగ్గరగా తెచ్చినపుడు ఒక అనుక్రమణ పట్టికను మొదలుపెట్టమని ఆయన చెప్పియున్నాడు. అన్ని ప్రార్ధనా సమావేశాలను టేప్ చేయవలసినదిగా కోరియున్నాను. ఆయన ఇంకా, అన్ని ప్రవచనాలను, జ్ఞానానికి సంబంధించిన మాటలను, విజ్ఞానాన్ని కలలను మరియు దర్శనాలను ఒకచోటుకు తెచ్చి వాటిని రికార్డు చేయవలసినదిగా కోరియున్నాడు.

ద్వితీయోపదేశకాండము 6:8,9

"అవి నీ కన్నుల నడుమ బాసికము వలె ఉండవలెను. నీ ఇంటి ద్వార బంధముల మీదను, నీ గవునుల మీదను వాటిని వ్రాయవలెను"

ఆయన ఈ విషయం చెప్పుటకు గల కారణమేమిటంటే మనము వాటిని మరచిపోదుమేమోనని మరియు తెలియక చెప్పబడిన దానికి మార్పులు చేయుదుమని, ఏదైనా ఒక మాటను మార్చినట్లయితే దాని అర్ధం మారిపోవును. అందుకని ఇశ్రాయేలీయులకు ఆయన మాటలను వారి ద్వారబంధములపై వ్రాసుకొనుడని చెప్పియున్నాడు. వారు ఆయన మాటను మరచిపోయి తప్పు చేయు ఆవిధముగా చెప్పియున్నాడు. వారికి ప్రతిదినము ఈ విషయములు గుర్తు చేయవలసియున్నదని ఆయనకు తెలుసు.

సమాచారాన్ని ఖచ్చితంగా చెప్పబడినట్లుగా తేదీలలో వ్రాయటం చాలా ముఖ్యం. దేవుడు చెప్పిన ఒక మాటలను, లేక ఒక దృశ్యాన్ని ఎన్నిమార్లు నేను ఆలోచించానో నాకే తెలియదు. వెనుకకు తిరిగి దానిని నేను తప్పుగా గుర్తించుకొనినట్లు.


అనుక్రమణ పట్టిక ఎన్నో విషయాలను అనుమతిస్తుంది. అది దేవుడు చేయు పనులను పెద్ద చిత్రములో చూపుతుంది. అనుకమ్రణ పట్టిక ప్రవహించు లేఖనములను గూర్చి తెలుసుకొనుటకు ఉపయోగించును.

యెషయ గ్రంధం 28 : 10

"ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము, సూత్రము వెంబడి సూత్రము

కొంతకాలము ఇచ్చట కొంత అచ్చట చెప్పుచున్నాడని వారనుకొందురు'' కొన్ని సందర్భాలలో గురూపదేశము చాలా కష్టముగా ఉంటుంది. ఉదాహరణకు దేవుడు నాతో ఒక సంఘము ఆయనను ఏ విధముగా వివాహము చేసుకొనినది తెలియపరచినాడు. ఆయన నాతో ఈ వివాహము ఏ విధంగా జరిగిందో తెలియజేశాడు. కాని కొంతకాలము క్రిందట దేవుడు నాకు కొన్ని మాటలను ఒక రాత్రి దృశ్యములో ఇచ్చాడు. అది ఆయన వివాహమునకు సంబంధించినది. ఆ దృశ్యాన్ని గూర్చి నేను పూర్తిగా మరచిపోయాను. మీరు చూడాలని నేను కోరుకొనేదేమంటే, ఆయన ఈ సమాచారము నాకు 29 జనవరి 1998 నాడు అనగా రెండు సంవత్సరముల క్రిందట ఇచ్చాడు. మీరు చూడొచ్చు. "ఇచ్చట కొంచెం అచ్చట కొంచెం" మన ప్రమాణాలలో చాలా చిన్నవి.





నేను ఒక సంఘానికి చెందిన అనుక్రమణ పట్టికను దిగువన ఇచ్చుచున్నాను. అందువలన నేను ఏ విధముగా ఈ విషయము మొదలు పెట్టినానో మీరు తెలుసుకొనగలరు. మనము ఎర్రరంగు పెట్టెను తీసుకొందాం. అవియన్నియు ఇక్కడ కొంచెం, అక్కడ కొంచెం అనే ఈయబడిన విషయాన్ని చేయవలసియున్నది. ప్రతి పెట్టె పైన తేది, సమావేశ వివరము, ఎవరు ప్రసంగం చేస్తారు, మరియు ఇతర సమాచారాన్ని కలిగియుంటివి. ఆ విషయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని గాని, లేక క్లుప్తముగా గాని ఆ పెట్టెలో యుంచుట మీ ఇష్టానికే వదిలివేయటమైనది. మీరు పెట్టెలో మీకు తెలిసిన మరింత సమాచారాన్ని ఉంచినట్లయితే అది వేరొక పెట్టెలో అనుసంధానం చెయ్యబడుతుంది. మీరు ఈ విధంగా చేసినట్లయితే మీరు ఆ సమాచారాన్ని వివరంగ ఒక నోట్ పుస్తకంలో గాని వేరే ఇతర చోట గాని నమోదు చేసుకొనండి.


అంత్యదినాల్లో దేవుడు ఏమి చెబుతున్నాడంటే ఆయన యొక్క ఆత్మను ప్రజలదరి పైకి క్రుమ్మరించునట్లు, అందువలన కలలు మరియు దర్శనములు వారు కందురని చెప్పుచున్నాడు. ఒక చిత్రము నందు 1000 మాటలు కలిగి, అందుభాగంగా ఎందుకు మనకు చిత్రాలను ఇచ్చుచున్నాడో తెలియదు. అనుక్రమణ పట్టిక వలె ఆ అనుక్రమణ పట్టికలను నేను మరుగుపరుచుట లేదు. అయితే అవి మన యొక్క ఆత్మలను, శరీరాలను, సంప్రదాయాలను మనలను పరిపాలించుచూ దేవుని నిజ నాయకత్వాన్ని, వదులుకొనులాగున చేయుచున్నవి.

దేవుడు నాకు అంతిమంగా చెప్పేవరకు సరియయిన బోధన పొందుటలో నేను ఎంతో ఆందోళన చెందాను. "చెప్పటం సమస్య కాదు, వానినన్నింటిని క్రిందకు తెచ్చుయే సమస్య". దానికి కొంత సమయం పడుతుంది. కాని మీరు సంఘ శరీరమునందు దేవుడు చేయు కార్యములను మీరు చూస్తారు. వానిని అంతకుముందు మీరు చూచియుండరు. ప్రతి మందిరము ఒక అనుక్రమణ పట్టికను కలిగియున్నట్లయితే వారు వారి మార్గంలో దేవుడు ఆ మచ్చల నుండి బయటకు వచ్చుటకు, ప్రభువును వివాహం చేయుటకు సిద్ధపడుదురు. మీరు ఒక అనుక్రమణ పట్టికను కలిగియున్నట్లయితే అది ఆచరణలో మీకు చెప్పగలదు. కాని మీరు మీ మనస్సును ఉపయోగించి విషయ వాసనలను వదిలి వేయవలెను.

దేవుడు నిగూఢమైన మీకు తెలియని విషయాలను చెప్పుచున్నపుడు

1. ఒక "ఆత్మ సంబంధ విషయము" మరియు నీ ఆలోచన – నీ సొంత ఆలోచనపై ఆధారపడటం
2. రెండవది "ఆత్మ సంబంధ విషయాలు" ఎక్కువగా యుండి – దేవుని నుండి ప్రకటన, అవగాహన.

# జీవితం అనే నది




### జీవితం ఈ నదిపై ఉన్నది

జరగనున్న విషయాలకు సంబంధించి హెచ్చరికలు పరిశుద్ధాత్మ బోధనలు.
ఆత్మ సంబంధమైనవి ఆత్మ సంబంధమైన వానితో పోల్చుతూనీ జీవితంలో దేవుని యొక్క ఉద్దేశ్యము
సవరణలు, శిష్యరికాలు, కలలు, దర్శనములు, మాటలు ఆయన మందిరమునకు దేవుని ప్రణాళిక
పునరుద్దరణ, ఆత్మ సంబంధమైన బహువానాలు, స్వస్థత విడుదల, వాక్య అవగాహన దేవుని విజ్ఞానము
మొదలైనవి ఆయన వధువుకు సూచన. మీకు తెలియని, మీరు చూడని జీవితం ఈ నదిపై ఉన్నది
జరుగనున్న విషయాలకు సంబంధించి హెచ్చరికలు పరిశుద్ధాత్మ బోధనలు ఆత్మ సంబంధమైనవి
ఆత్మ సంబంధమైన వానితో పోల్చుతూ నీ జీవితంలో దేవుని యొక్క ఉద్దేశ్యము సవరణలు, శిష్యరికాలు
కలలు, దర్శనములు, మాటలు ఆయన మందిరమునకు దేవుని ప్రణాళిక పునరుద్దరణ
ఆత్మ సంబంధమైన బహుమానాలు, స్వస్థత విడుదల, వాక్య అవగాహన
దేవుని విజ్ఞానము మొదలైనవి ఆయన వధువుకు సూచన.




# జీవితం అనే నది - ప్రారంభం

## స్వచ్ఛమైన జీవితం - నీటినిస్తుంది


నదికి పై భాగంలో ఏముందో దేవుడు నాకు గుర్తుగా చూపాడు.

ఒక దృశ్యంలో నేను పర్వతంపై భాగాన ఒక రాతి వస్తువు వైపు నడుస్తున్నట్లు దృశ్యంలో చూచిన చిత్రం




ఆకస్మాత్తుగా నేను దానిలో ఉన్నట్లు, చుట్టూ తిరుగుచున్నట్లు, అదేమిటో తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నట్లు.

ఆ గోడలు రాతితో చేసిన ముద్ద ఒకదానిపై ఒకటి పేర్చి కట్టబడినట్లుగా ఉన్నవి. ఆ గోడల్లో రాళ్ళణు విడదీసే విభాగాలు ఉన్నవి. అవి గోడలకన్నా 8 నుండ 10 అంగుళములు ఎత్తు తక్కువలో ఉన్నవి. నేను ఆ విభాగాలలో చుట్టూ తిరిగి తలను బయటకు పెట్టి చూడగా బయటకు వెళ్ళు మార్గము కనుపించినది.




